మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 78
పేజీలు : 3
మంగళవారం 07 అక్టోబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook



# బిహార్‌లో మోగిన ఎన్నికల నగారా

## రెండు దశల్లో పోలింగ్- నవంబర్ 14న కౌంటింగ్

## నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్

**టి మీడియా, అక్టోబర్ 6,ఢిల్లీ బ్యూరో :**
బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. వచ్చే నెల 6, 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి 17 నూతన సంస్కరణలు అమలు చేయనున్నట్లు తెలిపిన ఈసీ ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వినియోగిస్తున్నట్లు వివరించింది. 250 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అశ్వికదళాలతో గస్తీ నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్? కుమార్? వివరించారు. గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ కేటాయించామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్‌క్యాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న తొలి విడత నోటిఫికేషన్, 13న రెండో విడత నోటిఫికేషన్ వెలువడుతుందని చెప్పారు. 7 రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉపఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించింది. బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. అందులో ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు- 38, ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు- 2 ఉన్నాయి. బిహార్‌లో 7.42 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. పురుష ఓటర్లు 3.92 కోట్లు, మహిళా ఓటర్లు 3.50 కోట్లు ఉన్నారు. బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22లోపు ముగియనుంది. ఆ లోపే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్టు %జుజ% ఇంతకుముందు తెలిపింది. ప్రత్యేక ముమ్మర సవరణ- %హా×=%తో ఓటర్ల జాబితా 'శుద్ధీకరణ' జరిగిందని పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను సమీక్షించేందుకు ఇప్పటికే సీఈసీ బృందం రెండు రోజుల పాటు బిహార్‌లో పర్యటించింది.ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించకపోవడంతో జేడీయూ, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కూడిన మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధం కూడా ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమల మధ్యే ప్రధానంగా పోటీ ఉండనుంది. బిహార్‌లోని అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రకటించింది.



## మరో నాలుగు రోజులు

# వర్షాలే

## ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**టి, మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్ బ్యూరో**
రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.రేపు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది.బుధవారం నాడు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. గురువారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. శుక్రవారం నాడు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది.

# చిత్తశుద్ధితో విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ

- కర్మాగారం బలోపేతానికి సమగ్ర కార్యాచరణ
- సీఎం చంద్రబాబు

**టీ మీడియా, అక్టోబర్ 6, అమరావతీ బ్యూరో :**
విశాఖ ఉక్కు కర్మాగారం పటిష్టతకు, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏడాది కాలంలో కేంద్ర సాయం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్లాంట్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి వచ్చిందని ఇది ఆహ్వానించదగిన పరిణామంగా ముఖ్యమంత్రి తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్లాంట్ సామర్థ్యంలో 25 శాతం మాత్రమే ఉత్పత్తి జరగ్గా, ఈ సెప్టెంబర్‌లో అది 79 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ని నష్టాల నుంచి బయటపడేయడానికి, బలోపేతం చేయడానికి యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాల్సి ఉందని వివరించారు.గత సంవత్సర కాలంలో తీసుకున్న చర్యలు, సమిష్టి నిర్ణయాలు, సమన్వయం కారణంగా ప్లాంట్ మంచి ఫలితాలు సాధిస్తోందని సీఎం తెలిపారు. కర్మాగారాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణను రూపొందిస్తాయన్నారు. ప్లాంటు నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేయడంతో పాటు గరిష్ట ఉత్పత్తి స్థాయికి తీసుకెళ్లే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.




### గణనీయంగా పెరిగిన ఉత్పత్తి సామర్థ్యం

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి ఆర్థిక సాయం తెచ్చామన్నారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో నాడు కేంద్రం ప్లాంట్ పరిరక్షణ కోసం రూ. 11వేల 440 కోట్ల సాయం అందించిందని గుర్తు చేశారు. మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో ఆ నిధుల్ని వినియోగించి ప్లాంట్‌ను గాడిన పెట్టే పనులు చేపట్టామని అధికారులు వివరించారు. ఏడాది కాలంలో అటు కేంద్ర సాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో అందిస్తున్న సహకారంతో ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగిందని తెలిపారు.

మూడవ త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతం ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ప్లాంట్ పనితీరు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేస్తామని సీఎం స్టీల్ ప్లాంట్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతినెలా సీఎస్ స్థాయిలో ప్లాంట్?పై రివ్యూ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జీవీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి దిశా నిర్దేశం**
మరోవైపు రియల్ టైమ్ గవర్నెన్స్ విభాగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షకు సీఎస్ కె. విజయానంద్, మంత్రి పార్థసారథి, ఐటీ, ఆర్టీజీఎస్, సీఎంఓ ఉన్నతాధికారులు హాజరయ్యారు. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌరసేవల్లో ప్రజల సంతృప్త స్థాయిపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. అందిస్తున్న పౌర సేవలపై ప్రజల నుంచి ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ల సాయంతో రాష్ట్ర ప్రభుత్వం సమాచారం సేకరించింది.

**టి మీడియా, అక్టోబర్ 6,న్యూఢిల్లీ:**
బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి ఊరట లభించింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉండటంతో విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరించింది. తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై వంగా గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. హైకోర్టులో విచారణలో ఉండగా ఇక్కడకు ఎందుకు వచ్చారని పిటిషనర్ తరఫు లాయర్‌ను ప్రశ్నించింది. దీంతో తెలంగాణ హైకోర్టు స్టే




## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

ఇవ్వడానికి నిరాకరించిందని ఆయన బదులిచ్చారు. దీంతో అక్కడ స్టే ఇవ్వడానికి నిరాకరిస్తే ఇక్కడకు వస్తారా అని ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో హైకోర్టులో పెండింగ్ ఉన్నందున విచారణకు స్వీకరించలేమని పిటిషన్‌ను కొట్టివేసింది.కాగా తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేసిన గోపాల్ రెడ్డి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 9తో, ఇప్పటికే ఎస్సీలకు అమల్లో ఉన్న 15 శాతం, ఎస్టీలకు 10 శాతంతో కలిపి రిజర్వేషన్లు 67 శాతానికి చేరుతాయి. ఇది ముమ్మాటికీ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285కు విరుద్ధం. జీవో 9 ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తుందని దాఖలైన పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. ఈలోపు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేస్తే తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున సుప్రీంకోర్టును ఆశ్రయించామని, అత్యవసర పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జీవో అమలుపై స్టే ఇవ్వాలని పిటిషన్‌లో గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అయితే దీనినివిచారించిన సుప్రీంకోర్టు ఈ వ్యవహారం హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసింది.

# గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

- కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**టి మీడియా, అక్టోబర్ 6 , అమరావతి :**
విజయవాడ గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పుకొచ్చారు.. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు.కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు.కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలన వైఫల్యంతో



ముక్కుపచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ?128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యాన్ని అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ?ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకొనేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. వసతి గృహాలు కాదవి.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

- ఎలక్షన్స్ ఎప్పుడంటే..

**టి, మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్ బ్యూరో**
తాజా షెడ్యూల్ ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈ నెల 13వ తేదీన ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఆ రోజు నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 22న నామినేషన్లను స్క్రుటినీ చేస్తారు. వచ్చే నెల 11వ తేదీన ఉప ఎన్నిక నిర్వహిస్తారు. 14వ తేదీన కౌంటింగ్ చేసి, ఫలితాలు విడుదల చేస్తారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపీనాథ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ ఈ ఏడాది జూన్‌లో ఆయన గుండెపోటుతో కన్నుమూశారు. దీంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతా గోపీనాథ్‌కు కేసీఆర్ టికెట్ కేటాయించారు. ఇక కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, సీఎన్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్‌లు జూబ్లీహిల్స్ సీటు ఆశిస్తున్నారు. కానీ వీరిలో నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, సీఎన్ రెడ్డి పేర్లను కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ సర్కార్ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. వీరిలో ఒకరిని త్వరలోనే ఖరారు చేసే అవకాశం ఉంది.



# నరకానికి దగ్గరి'దారులు'

## గుంతలమయంగా ఆర్ అండ్ బీ రోడ్లు





**టి, మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ రహదారులపై అడుగడుగునా గుంతలు. ప్రమాదకరంగా మారుతున్న ప్రయాణాలు. ఇదీ రాష్ట్రంలో పలు రోడ్ల దుస్థితి. మారుమూల జిల్లాల్లో మాత్రమే కాదు రాజధాని నగరంలోనూ రహదారులు వాహనదారులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు రహదారులు దెబ్బతినడానికి ఒక కారణమైతే, నాసిరకం నిర్మాణాలు, ఇష్టానుసారంగా తవ్వేయడం లాంటివి ఇతర కారణాలని స్పష్టమవుతోంది. అయినప్పటికీ కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనదారుల రాకపోకలకు నిత్యం ఇక్కట్లు తప్పడం లేదు.

**కొత్తకోట నుంచి ఆత్మకూరు మార్గం**
సీసీ రోడ్డు కొట్టుకుపోయి ప్రమాదకర స్థితిలో వనపర్తి జిల్లాలో కొత్తకోట నుంచి ఆత్మకూరుకు వెళ్లే రూట్?లో మదనాపురం సమీపంలో ఊకచెట్టి వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించినా అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయలేదు. గత 20 రోజులుగా సరళాసాగర్, శంకర సముద్రం వరద నీరు పొంగి నిర్మాణంలో ఉన్న వంతెన పక్కన ఉన్న సిమెంట్ రోడ్డు(సీసీరోడ్డు) కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదాల నివారణకు పోలీసులు, స్థానికులు కలిసి గుంతలు ఏర్పడిన ప్రాంతాల్లో తాత్కాలికంగా కర్రలను ఏర్పాటు చేశారు.

**ఆధునిక సాంకేతికతతో నిర్మించినా**
ఒక్క కి.మీ దూరమైనా సవ్యంగా ఉన్న రహదారి హైదరాబాద్ నగరంలో ఒక్కటీ కనిపించటం లేదు. సాధారణ తారు రోడ్ల నుంచి జపాన్ సాంకేతికతతో, ప్లాస్టిక్‌తో నిర్మించిన రహదారుల వరకు ఇదే పరిస్థితి. సిమెంట్ రోడ్లూ ధ్వంసమయ్యాయి. శనివారం నగరంలోని షేక్‌పేట్ పైవంతెన సమీపంలో ఆర్టీసీ బస్సు ముందుచక్రాలు గుంతలో చిక్కుకుపోవడం రహదారుల పరిస్థితికి అద్దం పడుతోంది. గడిచిన 3 నెలల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 15 వేల గుంతలు ఏర్పడినట్లుగా ఇంజినీర్లు చెబుతున్నారు. అధికారులు లెక్కల్లో చూపనివి వాటికి రెట్టింపు సంఖ్యలోనే ఉంటాయని, మొత్తం 30 వేల గోతులు ఏర్పడినట్లుగా అంచనా. సిద్దిపేట నుంచి తొగుటకు వెళ్లే రూట్?లో తడకపల్లి వద్ద ఆర్?అండ్?బీ రోడ్డు దుస్థితి ఇది. ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనదారులు రాకపోకలు సాగిస్తారు. ఆర్టీసీ బస్సులు కూడా ఇదే దారి మీదుగా వెళ్తాయి. సుమారు 20 కిలోమీటర్ల రోడ్డుపై పలుచోట్ల కంకర తేలి, గుంతలమయంగా మారింది. అయినా కనీసం ప్యాచ్‌వర్క్ కూడా చేయడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నివేదికలతో సరి**
ఇటీవలి కుండపోత వర్షాలతో ఆర్ అండ్ బీ రోడ్లు చాలాచోట్ల దెబ్బతిన్నాయి. పలుచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. కంకర తేలి గుంతలు ఏర్పడిన పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 961 ప్రాంతాల్లో 1,009 కి.మీ మేర ఈ రోడ్లు దెబ్బ తిన్నాయని అంచనా. 235 చోట్ల వంతెనలు, కల్వర్టులు పాడయ్యాయి. మరోవైపు పలుచోట్ల రహదారులకు బుంగలు ఏర్పడ్డాయి. వీటి తాత్కాలిక మరమ్మతులకు రూ.64 కోట్లు, పూర్తి స్థాయి మరమ్మతులకు రూ.720 కోట్లు ఖర్చవుతాయని అధికారులు లెక్కలు వేశారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులపై ఇప్పటికే మూడుసార్లు రిపోర్ట్?లను తయారు చేశారు. అయినా కనీసం ప్యాచ్‌వర్క్‌లూ చేపట్టడం లేదు. దీంతో పలు వంతెనలు, కల్వర్టుల వద్ద వాహనదారులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తోంది.

**జీహెచ్ఎంసీ పరిధిలో వ్యయం ఇలా**
గత ఆర్థిక సంవత్సరంలో ప్రధాన రహదారుల మరమ్మతులకు: 17.41 కోట్లు ఖర్చు చేశారు.గత ఆర్థిక సంవత్సరంలో అంతర్గత రోడ్ల మరమ్మతులకు : 31.91 కోట్లు ఖర్చు చేశారు.ఈ ఏడాది ఇప్పటివరకు రోడ్ల నిర్వహణకు: 50 కోట్లు ఖర్చు చేశారు.

**నాగారం- కమలాపురం రహదారి**
రాత్రిళ్లు ప్రయాణించాలంటే భయం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం-కమలాపురం రహదారి ఇది. భద్రాచలానికి వెళ్లే ప్రధాన మార్గం కూడా కావడంతో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఈ రోడ్డుపై సుమారు 12 కి.మీ మేర పలుచోట్ల గుంతలు పడ్డాయి. రాత్రిళ్లు ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు.

# భారత్‌లో అత్యంత సంపన్న యూట్యూబర్

- ఎన్ని వందల కోట్లు సంపాదించాడంటే?



**టి, మీడియా, అక్టోబర్ 6 , డిల్లీ**
మీకు యూట్యూబ్ చానెల్ ఉందా? క్రియేటివ్‌గా కంటెంట్ ఇస్తే మీరు కూడా బాగా సంపాదించవచ్చు. లైఫ్‌స్టైల్, టెక్, కామెడీ వంటి విభాగాల్లో యూట్యూబ్ ఛానెళ్లు మొదలుపెట్టిన వారు చాలా మంది భారీగా ఆదాయాన్ని పొందుతున్నారు. ఆదాయాన్ని తెచ్చిపెట్టే డిజిటల్ వ్యాపారాలుగా ఇవి మారాయి.భారత్‌లో అత్యంత సంపన్న యూట్యూబర్ ఎవరో ఎవరో తెలుసా? "టెక్ ఇన్ఫార్మర్" తెలిపిన వివరాల ప్రకారం.. కమెడియన్ తన్మయ్ భట్ భారత్‌లో అత్యంత సంపన్న యూట్యూబర్. అతడి సంపద రూ.665 కోట్లు.
టెక్ ఇన్ఫార్మర్ తమ సోషల్ మీడియా పోస్టులో ఈ విషయాన్ని తెలుపుతూ.. "భారతదేశంలో కంటెంట్ క్రియేషన్ అనేది కొంతకాలంగా కోట్లు విలువ చేసే పరిశ్రమగా మారింది. కామెడీ నుంచి టెక్, ఎడ్యుకేషన్ నుంచి లైఫ్‌స్టైల్ వరకు క్రియేటర్లు భారీగా ఆడియన్స్‌ను సంపాదించుకుంటూ సంపద సృష్టిస్తున్నారు. ఇది డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఎంత శక్తిమంతంగా మారిందో తెలియజేస్తోంది అని పేర్కొంది.భారత్‌లోని టాప్ 10 యూట్యూబర్లు,
తన్మయ్ భట్ %-% రూ.665 కోట్ల సంపద (అంచనా),గౌరవ్ చౌధరీ (టెక్నికల్ గురూజీ) %-% సంపద రూ.356 కోట్లు, హాస్యనటుడు, చెస్ స్ట్రీమర్ సమయ్ రైనా %-% రూ 140 కోట్లు,క్యారీమినాటి (అజేయ్ నాగర్) %-% రూ.131 కోట్లు,భువన్ బామ్ (బీబీ కి వైన్స్) %-% రూ.122 కోట్లు,అమిత్ భడానా %-% రూ.80 కోట్లు,ట్రిగ్గర్డ్ ఇన్సాన్ %-% రూ.65 కోట్లు,ధ్రువ్ రాఠీ %-% రూ 60 కోట్లు,బీర్బైసెప్స్ రణవీర్ అల్లాబాదియా -రూ.58 కోట్లు,సౌరవ్ జోషి -రూ.50 కోట్లు.క్రియేటర్లు లైవ్ ఈవెంట్స్, బ్రాండ్‌ల కొలబరేషన్, యాడ్స్ ద్వారా ఆదాయం సంపాదిస్తున్నారు. భారత్‌లో డిజిటల్ ఇన్ఫ్లూయెన్సర్ మార్కెట్ 2026 నాటికి రూ.3,000 కోట్లు దాటుతుంది. దేశంలో ఇంటర్నెట్ వినియోగం పెరగడంతో పాటు, జెన్-జీ వ్యూయర్స్ భారీగా పెరిగిపోతున్నారు.

## నాగిరెడ్డి మరణం కాంగ్రెస్‌కి తీరని లోటు

- డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి



**టీ మీడియా, అక్టోబర్ 6 ,వనపర్తి బ్యూరో :**
వనపర్తి మండలం సవాయి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ సాని నాగిరెడ్డి మరణ వార్త కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి నాగిరెడ్డిపార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సవాయిగూడెం గ్రామమానికి 18 సంవత్సరాలు సర్పంచిగా నియామకమై గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. నాగిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని తెలిపారు. నాగిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. . నాగిరెడ్డి లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు.నివాళులర్పించిన వాళ్ళు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి మండల్ %చీూఖ×% అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్ , సీనియర్ నాయకులు హరిబాబు రెడ్డి, ధర్మారెడ్డి, ఎంట్ల రవి, విజయ్ , వెంకటేష్ ,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో మరో హైదరాబాద్ విద్యార్థి మృతి

- 48 గంటల్లోనే 2 మరణాలు



**టి, మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్:**
గడచిన 48 గంటల్లో అమెరికాలో ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతి చెందారు. శనివారం తెల్లవారు జామున హైదరాబాద్‌కు చెందిన 28 ఏళ్ల దళిత విద్యార్థి చంద్రశేఖర్ పోల్ డల్లాస్‌లో కాల్చి చంపబడ్డ సంగతి తెలిసిందే. తాజాగా మరో హైదరాబాద్ విద్యార్థి మృతి చెందాడు. అమెరికాలో 48 గంటల్లో రెండోసారి హైదరాబాద్ విద్యార్థి మరణం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన 25 ఏళ్ల షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ అనే విద్యార్థి అక్టోబర్ 5వ తేదీ (ఆదివారం) నాడు అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. షెరాజ్ చంచల్‌గూడ ప్రాంతానికి చెందినవాడు. ఇటీవలే అమెరికాకు వెళ్లినట్లు సమాచారం.ఇదే 48 గంటల్లో జరిగిన రెండో మృతి. అంతకు ముందు రోజు మరో హైదరాబాద్ విద్యార్థి 28 ఏళ్ల యువకుడు చంద్రశేఖర్ పోలే టెక్సాస్‌లోని డల్లాస్‌లో కాల్పుల్లో మృతిచెందాడు. బీఎన్ నగర్కు చెందిన చంద్రశేఖర్ డల్లాస్‌లోని గ్యాస్ స్టేషన్లో పార్ట్ టైమ్ పనిచేస్తూ తన ఖర్చులు నెట్టుకొచ్చేవాడు. శనివారం తెల్లవారుజామున దొంగల దాడిలో ఆయన కాల్పులకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. చంద్రశేఖర్ డెంటల్ సర్జరీలో పట్టా సాధించాడు. 2023 ఆగస్టు 21 నుంచి డెంటన్లోని నార్త్ టెక్సాస్ విశ్వవిద్యాలయంలో డేటా అనలిటిక్స్లో మాస్టర్స్ చదువుతున్నాడు. చంద్రశేఖర్ మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మరణించిన విద్యార్థి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడంలో ప్రభుత్వ సహాయం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



## పూసల సంఘం నాయకులు కృతజ్ఞతలు

**టీ మీడియా ,అక్టోబర్ 6 ,మంథని:**
మంథని పూసల సంఘం భవనానికి నిధులు కేటాయించినందుకు మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపిన మంథని పూసల సంఘం పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో మంథని పూసల సంఘం భవనానికి మంత్రి గారి నిధుల కింద 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు ఆదివారం రోజున హైదరాబాద్ లో మంత్రి కార్యాలయంలో మంథని పూసల సంఘం నాయకులు ఐటి శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య జిల్లా ఉపాధ్యక్షులు పట్టెం నరసయ్య చేను రవి కావేటిసమ్మయ్య కావేటి శ్రీనివాస్ కావేటి రవి గుడ్ల గురువేష్ పాల్గొన్నారు



## నామకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు

**టీ మీడియా, అక్టోబర్ 6, మేడ్చల్ :**
దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ మనుమడి తొట్టెల కార్యక్రమానికి విచ్చేసి నామకరణం చేసిన మల్కాజ్గిరి మాజీ పార్లమెంట్ సభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ వారితోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి రెడ్డి మున్సిపాలిటీ ఓ బి సి అధ్యక్షులు కుమార్ యాదవ్ దూలపల్లి సహకార బ్యాంక్ డైరెక్టర్ రాజు పాల్గొని ఆశీర్వదించారు.

# అసైన్డ్ భూముల్లో తవ్వకాలు

- మామూళ్లు ఇస్తే అభ్యంతరం లేదట



**టి మీడియా, అక్టోబర్ 6, హిమాయత్‌సాగర్ :**
కొత్వాల్‌గూడకు సమీపంలోని హిమాయత్?సాగర్? ఎఫ్?టీఎల్? సరిహద్దు సమీపంలో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. పట్టపగలే పొక్లెయిన్?తో మట్టిని తవ్వేసి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నా కూడా జలమండలి అధికారులు చూడడం లేదు. ఆ భూముల్లో టిప్పర్లు, మట్టి తవ్వకాలు జలమండలికి సంబంధం కదా, మాకెందుకని మైనింగ్, రెవెన్యూ ?అధికారులు పట్టించుకోవడం లేదు.

**తుమ్మలూర్‌లో అసైన్డ్ భూముల్లో**
ఈ అక్రమ మట్టి తవ్వకం హిమాయత్?సాగర్? సహా శంషాబాద్?, షాబాద్?, మహేశ్వరం మండలాల్లోని కొన్ని గ్రామాల్లో యథేచ్ఛగా కొనసాగుతోంది. కొందరు ప్రజాప్రతినిధులు, నాయకులు సూత్రధారులు రాత్రివేళల్లో ఆ మట్టిని తవ్వేసి పరిశ్రమలు, ప్రైవేటు నర్సరీలకు విక్రయిస్తున్నారు. రోజుకు 500 నుండి 700 ట్రిప్పుల మట్టిని తవ్వేస్తూ, నెలకు రూ.8 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకూ సంపాదిస్తున్నారు.

**పరిశ్రమల ఏర్పాటు నేపథ్యంలో**
నగరంలో ఫ్యూచర్?సిటీ, ఫ్యాబ్?సిటీ నిర్మాణాల నేపథ్యంలో షాబాద్?, శంషాబాద్?, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం మండలాల్లో పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. పునాదులు తవ్విన తర్వాత వాటిలో నాణ్యమైన మట్టిని పోయాలని ఇంజినీర్లు సూచించారు. దీంతో 10-15 కిలోమీటర్ల దూరంలోని హిమాయత్? సాగర్ అసైన్డ్? భూములను ఎంచుకుని వాటిని తవ్వేస్తున్నారు.
ఈ మట్టిని నర్సరీలకూ సరఫరా చేస్తున్నారు. షాబాద్? పరిధి సోలిపేట్?లోని సర్వే నంబరు 350లో 110 ఎకరాల అసైన్డ్? భూములు, తుమ్ములూర్? సర్వే నంబర్? 315లో వంద ఎకరాల్లో మట్టి తవ్వుతున్నారు. ఒక లారీ ఎర్రమట్టి రూ.5వేల చొప్పున రోజుకు గరిష్ఠంగా 700 ట్రిప్పులు అనుకుంటే రోజుకు రూ.49లక్షల వరకు వారికి ఆదాయం వస్తుంది.

**రాత్రివేళల్లో మట్టి తవ్వుకుంటే అభ్యంతరం లేదా**
మహేశ్వరం, శంషాబాద్?, షాబాద్? మండలాల్లోని గ్రామాల్లో మట్టి తవ్వకాలపై కొందరు రెవెన్యూ, మైనింగ్? అధికారులు, సిబ్బందికి తెలిసినప్పటికీ వీరిలో కొందరు అధికారులు రాత్రివేళల్లో మట్టి తవ్వుకుంటే అభ్యంతరం లేదంటూ అభయమిస్తున్నారు. దీన్ని అలుసుగా తీసుకుని అక్రమార్కులు ఒక టిప్పర్?కు ఇంత చొప్పున మామూళ్లు సమర్పించుకుంటున్నారు. ఈ మేరకు మట్టితో వెళ్తున్న టిప్పర్లను గస్తీ పోలీసులు గమనిస్తే వారికి ప్రజాప్రతినిధులు ఫోన్లు చేసి సాఫీగా వెళ్లేలా చూస్తున్నారు.

**అసైన్డ్ భూమిలో అక్రమ ప్లాట్లు**
డివిజన్? కేంద్రమైన నర్సాపూర్?కు సమీపంలో ఆర్?ఆర్?ఆర్? నిర్మాణానికి ప్రతిపాదించడం, పట్టణం మీదుగా రెండు జాతీయ రహదారులు వెళ్లడంతో ఇక్కడ స్థిరాస్తి వ్యాపారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో వెల్దుర్తికి వెళ్లే మార్గంలో 36,37,38 సర్వే నంబర్లలో జోరందుకుంది. కొందరు రైతులు వెంచర్? అభివృద్ధి కోసం అమ్మేశారు. అగ్రిమెంట్? చేసుకున్న వ్యాపారి పట్టా భూములను ఆనుకుని ఉన్న సర్వే నంబరు 79లోని కొంత అసైన్డ్? భూమిని సైతం ప్లాట్లు చేసి అమ్మేశారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిలోంచే రోడ్డు సైతం నిర్మించడం గమనార్హం.

**అమ్మకానికి అసైన్డ్ భూములు**
మెదక్? జిల్లాలో పరిసర ప్రాంతాల్లో పట్టా భూముల ధరలు తక్కువగా ఉన్నాయి. దీంతో పట్టణ చుట్టుపక్కల హైదరాబాద్?, మెదక్? ప్రధాన జాతీయ రహదారులను ఆనుకుని ఉన్న 76,79, 731 సర్వే నంబర్లలోని అసైన్డు భూముల ధరలకు రెక్కలొచ్చాయి. అక్కడి ఆర్?ఆర్?ఆర్? నిర్మాణానికి భూసేకరణ జరుగుతుండగా ఇదే అదునుగా స్థిరాస్తి వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఈ భూములను వాణిజ్య అవసరాలకు అక్రమంగా విక్రయిస్తున్నారు.




## స్వచ్ఛంధ సంస్థల వార్షికోత్సవాలు

**టీ మీడియా, అక్టోబర్ 6 ,మంథని:**
మంథని విద్యార్థి యువత స్వచ్ఛ ంద సంస్థ 42 వసంతాలు..యశస్సు సమాచార వేదిక40వసంతాల వేడుకలను విజయ వంతం చేయాలని కొండేల మారుతి కోరారు.సోమవారం సంస్థాగతకార్యాలయం లో సమాచార ఆహ్వాన పత్రిక లను గట్టు నాగన్న ఆవిష్కారించారు.. రెండు వేలకు పైగా స్ఫూర్తి, ప్రయోజిత కార్యాక్రమాలను అలాగే చారిత్రాత్మక సమాచార సంచికల ఆవిష్కరణ ప్రముఖుల సత్కారవీచికలు గా యశస్సు శ్రేష్ఠ పతాకలై సంస్థ 40 వసంతాలుపూ ర్తి చేసుకున్నాయని ఆయన అన్నారు.ఈనెల 12 వతేది ఆదివారం నాడు హైదరాబాద్ లోపని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట యూనియన్ వారిఆడిటోరియం లో ఉత్సవం నిర్వహిస్తున్నమన్నారు.. ఆరోజు ఉదయం పది గంటలకు శ్రేయోభిలాషులకు హాజరై విజయ వంతం చేయాలని కొండేల మారుతీ కొరారు ఈ సందర్భంగా హజరై ప్రసంగించిన గట్టు నాగన్న, తాటి బుచ్చయ్య గౌడ్, రామడుగు మారుతీ రావు, పోరెడ్డి వెంకట రెడ్డి, నారమల్ల కృష్ణ.. కొమురవెల్ల సత్యనారాయణ.. పోతు జోతిరెడ్డిఇత్యాదుల తమ సంఘీభావం ప్రకటించారు.

## కుక్కలు పందుల నుండి కాపాడండి



**టీ మీడియా, అక్టోబర్ 6, అమరచింత :**
పందుల కుక్కల బేడద నుండి ప్రజా లను కాపాడలని అమరచింత మున్సిపల్ కమిషనర్ కుసోమవారం వినతి పత్రం సమర్పించిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘ%శీ% వనపర్తి జిల్లా అధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ. 4వ వార్డులో పందుల బెడదతో తీవ్ర దుర్వసన తో ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని,వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఐదో వార్డులో కుక్కల బెడద ఉండడంవల్ల ఇటీవల చాలామంది ప్రజలకు కుక్కలు కలవడంతో హాస్పిటల్ల చుట్టూ తిరిగి ఇబ్బందుల పాలవుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని నాలుగో వార్డ్ లో పందులను ఐదో వార్డులు కుక్కలను ఆ యొక్క ప్రాంతాల నుంచి తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు విజ్ఞప్తి చేశారు. ప%శీ%దులు కుక్కల బెడదలతో దుర్వాసన రావడంతో ప్రజలు విపరీతమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఆయా వార్డుల్లో రాత్రి వేళలో ప్రజలు తిరగాలంటేనే పందుల కుక్కల బెడదకు భయపడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎస్సీ అరుణ్ కుమార్,కెవిపిఎస్ మండలనాయకులు విజయ్. సురేష్. నిషాంత్. అవాజ్ జిల్లా నాయకులు షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బహుజన అభ్యున్నతికి పోరాటం చేసే శ్రీధర్ బాబు



**టీ మీడియా, అక్టోబర్ 6,మంథని:**
అంబేద్కర్ భవనానికి కోటి రూపాయల మంజూరు దళిత బహుజన వర్గాలకు అండగా నిలిచే వ్యక్తి శ్రీధర్ బాబు సేగ్గం రాజేష్ అంబేద్కర్ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోటి రూపాయలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని దళితుల అభ్యున్నతికి నిరంతరం పోరాటం చేసే వ్యక్తి శ్రీధర్ బాబు అని తెలంగాణ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సేగ్గం రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొని హర్షం వ్యక్తం చేశారు.

# హైదరాబాదీలు బీ అటెన్షన్

- మెట్రో రెండో దశ విస్తరణ



**టి, మీడియా, అక్టోబర్ 6, హైదరాబాద్:**
హైదరాబాద్ నగరంలో మెట్రో రెండో దశ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా సన్నద్ధమవుతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల ముందు కనీసం కొన్ని కారిడార్లను పూర్తి చేయాలన్న లక్ష్యంతో సర్కారు వేగవంతంగా అడుగులు వేస్తోంది. మొత్తం 162.9 కిలోమీటర్ల విస్తీర్ణంలో 8 కారిడార్ల నిర్మాణానికి రూ.43,847 కోట్ల వ్యయం అంచనా వేయబడింది. ప్రాజెక్ట్‌కి 48 శాతం రుణాలను అంతర్జాతీయ బ్యాంకుల ద్వారా 2%-%4 శాతం వడ్డీతో సేకరించనున్నారు. కేంద్ర ప్రభుత్వం సావరీన్ గ్యారంటీతో పాటు 18 శాతం నిధులు సమకూర్చనుంది. ప్రతి కారిడార్‌ను వేగంగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వేర్వేరుగా టెండర్లు పిలవాలని నిర్ణయించింది. ఒక్కో కారిడార్‌ను ఒక్కో నిర్మాణ సంస్థకు అప్పగిస్తే పనులు ఆలస్యమయ్యే అవకాశాలు తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.ముఖ్యంగా, ఎల్బీనగర్%-%హయత్‌నగర్ (7.1 కి.మీ), ఎంజీబీఎస్%-%చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), రాయదుర్గం%-%కోకాపేట్ నియోపోలిస్ (11.6 కి.మీ) వంటి చిన్న కారిడార్లను వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సర్కారు ముందుకు సాగుతోంది. రెండో దశ ప్రాజెక్టులో భాగమైన ఓల్డ్‌సిటీ కారిడార్‌కు సంబంధించి ఆస్తుల సేకరణ 65 శాతం పూర్తయింది. ఈ నెలాఖరులోగా మిగతా ఆస్తుల స్వాధీనం పూర్తి చేసి టెండర్ పిలిచే అవకాశాలు ఉన్నాయి.

**తగ్గనున్న మెట్రో డిపోలు**
రెండో దశలో కొత్తగా ఐదు కారిడార్ల కోసం ఇప్పటికే ఉన్న ఉప్పల్, మియాపూర్ డిపోలను వినియోగించే అవకాశం ఉంది. దీంతో కొత్త డిపోల అవసరం గణనీయంగా తగ్గనుంది. శంషాబాద్%-%భారత్ ఫ్యూచర్ సిటీ, ప్యారడైజ్%-%మేడ్చల్, ప్యాట్నీ%-%శామీర్పేట్ మార్గాలకు మాత్రమే కొత్తగా రెండు డిపోలు నిర్మిస్తే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు. ఫ్రాన్స్‌కు చెందిన కియోలిస్ గ్రూప్ ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో ఆపరేషన్స్, మెయింటెనెన్స్ బాధ్యతలను నిర్వర్తిస్తోంది. ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా దుబాయ్, లండన్, పారిస్, షాంఘై, దోహా నగరాల్లో కూడా మెట్రో రైల్ల సేవలను నిర్వహిస్తోంది.ఎల్అండ్‌టీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, కియోలిస్ 2026 వరకు హైదరాబాద్ మెట్రో నిర్వహణ కొనసాగించనుంది. రెండో దశ పూర్తయిన తర్వాత కూడా అదే సంస్థ ఆధ్వర్యంలో ఆపరేషన్లు కొనసాగించే అవకాశం ఉంది. డీపీఆర్‌కి కేంద్రం నుంచి ఆమోదం రాగానే 8 కారిడార్ల పనులు ఏకకాలంలో ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలో కేంద్ర మంత్రులతో పలు దఫాలుగా సమావేశమై, ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరించింది. రెండో దశ పూర్తయితే నగర రవాణా వ్యవస్థలో మరో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని అధికారులు చెబుతున్నారు.



## గాయపడిన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**టీ మీడియా, అక్టోబర్ 6, దేవరకద్ర:**
రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని పరమర్శించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సిమ్స్ ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మూసాపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గౌతమ్ , ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నాగేష్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రాజు ను పరామర్శించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.అనంతరం డాక్టర్ల తో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. మహబూబ్ నగర్ సిమ్స్ ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గాజులపేట గ్రామానికి చెందిన యాదగిరి ని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ ని కోరడం జరిగింది.



## అత్తను హత్య చేసిన కోడలు అరెస్టు

- డిఎస్పీ వెంకటేశ్వరావు

**టీ మీడియా ,అక్టోబర్ 6 ,రేవల్లి :**
అత్త అమ్మతో సమానం అన్నారు ఓ కోడలు ఆ నానుడిని మరిచి వృద్ధాప్యంలో అన్ని తానై చూసుకోవాల్సింది పోయి కర్కోటకంగా మారి అచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచి చంపిన సంఘటన వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో జరిగింది. 4 మధ్యాహ్నం సుమారు 01:00 గంటల సమయంలో, నిందితురాలు దొడ్డి బొగురమ్మ, తన అత్త దొడ్డి ఎల్లమ్మ, భర్త దశరథ, వయసు 75, ఆమెను గోలీలకు, తిండికి, ఖర్చులకు పైసలు ఇయ్యమని ఒకటే పోరు పెడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తుందని, నిన్న కూడా ఆమెతో పైసల కోసం గొడవ పెట్టుకోగా, ఆమెను చంపి పీడ వదిలించుకోవాలనే ఉద్దేశంతో, ఆమె ఇంట్లో, చుట్టుప్రక్కల ఎవ్వరు లేనిది చూసి ఆమె ఇంట్లోకి పోయి, తన అత్తా చేతి కట్టెతో నడుము భాగంలో కొట్టి, ఇంట్లో ఉన్న ఇనుప పెంకు తీసుకొని ఆమె తలపై వీపుపై తొడల భాగంలో పెంకు కొన భాగంతో భలంగా కొట్టగా బలమైన రక్త గాయాలతో మంచం మీద వెల్లకిల పడి మాట్లాడకుండా పడి పోయింది. తరువాత ఆమె చనిపోయిందని నిర్ధారించుకొని, ఈ విషయం నా మొగుడికి తెలిస్తే నన్ను చంపుతాడని భయపడి ఎవరికీ తెలియకుండా మంచంపై మరియు భూమి పై పడిన రక్తం మరకలు తుడిచి ఏమి తెలియనట్టు ఉన్నాను.మొదట ఆమె కుటుంబ సభ్యులు ఆమె అత్తా మృతిని ముసలి వయస్సు కారణంగా చానిపోయి ఉండవచ్చని అనుకున్నారు. అయితే 05.10.2025న మృతురాలి అంత్రక్రియలకు సిద్ధమయ్యే సమయంలో, వెన్నుపూస, తొడలపై గల రక్త గాయాలను గమనించి, నిందితురాలు బొగురమ్మను నిలదీయగా, ఆమె చేసిన హత్యను ఒప్పుకున్నది. తర్వాత, బొగురమ్మ గుడ్లనర్వ గ్రామం (బిజినపల్లి మండలం)లో తన తల్లిదండ్రుల ఇంటికి పారిపోయి ఉండగా ఈ రోజు అనగా తేది 06.10.2025న రేవల్లి పోలీసులు బొగురమ్మను గుడ్లనర్వ గ్రామంలో గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమె యొక్క నేరం ఒప్పుకోలు ఆధారంగా, రక్తం మరకలు ఉన్న ఇనుప పెనం, మృతురాలి చేతి కర్ర, రక్తపు మరకలు తుడిచిన బట్టలు వంటి సాక్ష్యాలను సీజ్ చేసి పంచనామా చేయబడింది.ఈ కేసును చేదించడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, రేవల్లి ఎస్సై, రజిత మరియు పోలీసు కానిస్టేబుళ్లు,అంజనేయులు, రామకృష్ణ, మౌలానలను డిఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో వనపర్తి సిఐ, కృష్ణయ్య, రేవల్లి ఎస్సై,రజిత, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హెల్మెట్ లేకుండా వెళ్తున్న వారికి అవగాహన

**టీ మీడియా, అక్టోబర్ 6, మేడ్చల్:**
జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ రైడ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎవరైతే హెల్మెట్ లేకుండా వెళ్తున్నారో వారిని ఆపి వారందరికీ కౌన్సిలింగ్ చేసి వారి ఫోన్లోనే ఫోటో తీసి స్టేటస్ పెట్టించి "నేను హెల్మెట్ లేకుండా పోవడం వల్ల ఈరోజు పోలీసులు పట్టుకున్నారు ఇది నా మంచి కోసం నాకు భవిష్యత్తులో ప్రాణా నష్టం గానీ ప్రమాదం జరగకుండా ఉద్దేశం చేశారు కాబట్టి ఇలాంటి తప్పులను మరోసారి చేయను" అనే మెసేజ్ ఇచ్చేలాగా వారి వారితోటే స్టేటస్ పెట్టించి వినూత్న రీతిలో అవేర్నెస్ క్యాంపెయిన్ చేశారు కార్యక్రమంలో బాల నగర్ సిపి నరేష్ రెడ్డి జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ అలాగే జీడిమెట్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నకిలీ మద్యం తయారీపై చంద్రబాబు సీరియస్

- ఇద్దరు టీడీపీ నేతలు సస్పెన్షన్?
- అరెస్టులకు వెనుకాడవద్దని సీఎం ఆదేశాలు -

**టీ మీడియా, అక్టోబర్ 6, అమరావతీ బ్యూరో :**
అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్?గా తీసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలకు అధికారులను ఆదేశించారు. నకిలీ మద్యం తయారీలో ఎవరు ఉన్నా ఉపేక్షించవద్దని అధికారులకు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ తంబళ్ల పల్లె ఇంచార్జ్ జయచంద్రారెడ్డికి ప్రధాన నిందితుడితో సంబంధాలపైనా నిష్పక్షపాతంగా విచారణ చేయాలని తెలిపారు. మరోవైపు నకిలీ మద్యంలో ఆరోపణలు ఎందుర్కొంటున్న పార్టీ నియోజవకర్గ నేత జయచంద్రారెడ్డిని, కట్టా సురేంద్ర నాయుడులను పార్టీ నుండి సీఎం సస్పెండ్ చేశారు.నేతల సస్పెన్షన్?తో పాటు అరెస్టులకు వెనుకాడవద్దని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నకిలీ మద్యం, ప్రజారోగ్యం విషయంలో దేన్నీ సహించేది లేదని తెల్చిచెప్పారు. ములకలపల్లిలో నకిలీమద్యం వ్యవహారంతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్న వైఎస్సార్సీపీ ప్రచారానికి సీఎం చెక్ పెట్టారు. గతంలో ఎర్ర చందనం స్మగ్లర్?కు చిత్తూరు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చిన వైఎస్సార్సీపీ అధిష్టానం అభాసుపాలైన విషయం తెలిసిందే. కానీ నేడు ఆరోపణలు రాగానే టీడీపీ నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేసి అరెస్టులు చేయించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది.ఏఎన్ఆర్ బార్?ను సీజ్ చేసిన అధికారులు : ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఏఎన్ఆర్ బార్?ను భవానీపురం ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన ఏఎన్ఆర్ బార్ ములకల చెరువు కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్ధనరావుకు చెందినదిగా అధికారులు గుర్తించారు. బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో గోదాములు పరిశీలించారు. ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఆనవాళ్లపై ఎక్సైజ్ అధికారుల ఆరా తీశారు.ఏఎన్ఆర్ బార్ ఎదురుగా గోదాములో పెద్దఎతున్న మద్యం తయారు చేసే బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. అక్కడి గోదాంలో స్పిరిట్ డ్రమ్ములు, ఖాళీ బాటిల్స్, మూతలు స్వాధీనం చేసుకున్నారు. తయారైన కల్తీ మద్యం సుమారు 90 క్యాన్లకు పైగా ఉన్నట్లు గుర్తించారు. పెద్దఎత్తున కల్తీ మద్యం తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లా ఎక్సైజ్ డీసీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ బార్ లైసెన్సును సస్పెండ్ చేశామని రద్దు చేసే అవకాశం ఉందని ఎక్సైజ్ అధికారులు చెప్పారు.




**నిందితుల కోసం విస్తృతంగా గాలింపు**
మరోవైపు ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ కేసులో నిందితుల కోసం ఎక్సైజ్ ఎన్?ఫోర్స్?మెంట్? అధికారులు విస్తృత సోదాలు చేపట్టారు. గుంటూరు జిల్లా తెనాలిలో తనిఖీలు చేపట్టారు. కేసులో ఏ-12గా ఉన్న కొడాలి శ్రీనివాసరావు తెనాలిలోని ఐతానగర్‌లోని ఓ అపార్టుమెంట్లో నివసిస్తున్నారు. తెనాలి వచ్చిన ఎక్సైజ్ పోలీసులు శ్రీనివాసరావు కోసం వెతకగా అప్పటికే ఆతను పరారయ్యాడు. కొన్నేళ్లుగా తెనాలిలో నివాసం ఉంటున్న శ్రీనివాసరావు వైఎస్సార్సీపీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. 2024 సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పోలింగ్ ఏజెంట్‌గానూ వ్యవహరించారు.నకిలీ మద్యం తయారీదారులతో శ్రీనివాసరావుకు సంబంధాలున్నట్లు తెలుస్తోంది. మొలకలచెరువులో నకిలీ మద్యం తయారీ కేంద్రానికి సంబంధించిన షెడ్డు శ్రీనివాసరావు పేరుతో లీజుకు తీసుకున్నట్లు తెలుస్తోంది. తెనాలిలోని శ్రీనివాసరావు నివాసంలో ఎక్సైజ్ అధికారులు సోదాలు నిర్వహించగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. కేవలం లీజు ఒప్పందం కోసం కొడాలి శ్రీనివాసరావుని వాడుకున్నారా అనే కోణంలో విచారణ జరుగుతోంది. పరారీలో ఉన్న నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. శ్రీనివాసరావు దొరికితే ఈ కేసులో అతని పాత్ర బయటకు వచ్చే అవకాశం ఉంది.

# మంత్రి పొన్నం క్షమాపణ చెప్పాల

- ఎమ్మార్పిఎస్ డిమాండ్

**టీమీడియా,అక్టోబర్6,ఎండపల్లి:**
మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలంటూ ఎమ్మార్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఎం ఆర్ పి ఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు చెన్నకుమార స్వామి ఆధ్వర్యంలో రాజారాంపల్లి వివేకానంద కూడలి వద్ద రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధర్మపురి నియోజకవర్గం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సంధర్భాన్ని తీవ్రంగా కండిస్తూ నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఇన్‌చార్జి మంత్రులు మీడియాసమావేశంలో ఆలస్యంగా హాజరైన ధర్మపురి నియోజకవర్గ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను, మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మనకు టైం విలువ తెలుసు జీవితమంటే తెలుసు వాడికేం తెలుసు ఆ దున్నపోతు గానికి అని అంటూ సహచర మంత్రిని అనుచిత వ్యాఖ్యలు చేశారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అవమానించారని మంత్రిని, అవమానించడమే కాక దళితజాతినిఅవమానించేవిధంగా మాట్లాడారని మండిపడ్డారు. మాదిగ జాతికి డబ్బులు,పదవులు ముఖ్యం కాదు,ఆత్మగౌరవమేముఖ్యమని అన్నారు.24 గంటల లోపల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగ జాతికి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వెంటనే క్షమాపణలుచెప్పాలనిడిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పనియెడలరాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి దిష్టి బొమ్మలు దహనం చేస్తామని పొన్నం ఇంటి ముట్టడికి కూడా వెనకాడమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలొ ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్,సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్,తాడూరి హన్మయ్య గ్రామ శాఖ అధ్యక్షులు సుంకే తిరుపతిలింగంపెల్లి నవీన్,సీపెల్లి సాగర్, ప్రవీణ్,వినోద్,రాజేందర్, శ్రీనివాస్,అరుణ్,రిషి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు**

**టీ మీడియా, అక్టోబర్ 6,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ, బౌరంపేట్ విలేజ్, త్రిపుర ల్యాండ్ మార్క్ లో ఎన్నో సంవత్సరాలుగా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్న ప్రధాన సమస్య వర్షాకాలంలో వరద నీటితో అక్కడ చాలా నివాస గృహాలు నీటమునగడం జరుగుతుంది. ఈ సమస్యని స్థానిక కాలనీవాసులు మాజీ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి దానికి పరిష్కార మార్గంగా కాలనీ నుంచి బయటకు నాలా పైప్లైన్ ద్వారా వరద నీటిని మళ్లించాలని అధికారులకు తెలపగా దీనికి పరిష్కార మార్గంగా సోమవారం రోజు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి తో కలిసి పనులు ప్రారంభించిన మాజీ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, బహుదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్, ఆర్కల విజయ్ గౌడ్, రాష్ట్ర ఒబిసి జాయింట్ కోఆర్డినేటర్ గడ్డమీద భరత్ గౌడ్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమంపై కీలక సమావేశం

**టీ మీడియా, అక్టోబర్ 6,మేడ్చల్:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు "బాకీ కార్డు ఉద్యమం"ను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు ,వివేకానంద గౌడ్, బండారి లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి అలాగే మాల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లతో పాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా మోసం చేసిందని, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని,వంచనను బయటపెట్టడానికి బీఆర్ఎస్ పార్టీ "బాకీ కార్డు" రూపంలో ప్రజల్లోకి వస్తోందని పేర్కొన్నారు.